DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 18-02-2026

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే పాత్ర కీలకం

- బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి
- గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.

6








# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా

### ఇసుక లారీల బీభత్సంపై కదం తొక్కిన యువత

- ములకపాడు క్రాస్ రోడ్డు వద్ద భారీ రాస్తారోకో
- మృత్యుమార్గంగా మారిన భద్రాచలం చర్ల రహదారి రోడ్డు దుస్థితి పై ఆందోళన
- పెద్ద ఎత్తున రోడ్డుపై భైఠాయించిన యువకులు, మహిళలు, స్థానికులు, విద్యార్థులు
- నాలుగు గంటల పాటు స్తంభించిన రవాణ
- రోడ్లకు తక్షణ మరమ్మత్తులు చేయాలని డిమాండ్
- ధ్వంసమైన రోడ్ల వలన ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆగ్రహం
- ఇసుక రవాణా నిలిపివేయాలంటూ అల్టిమేటం
- మద్దతు తెలిపిన అఖిలపక్షం

2

ఇసుక లారీల బీభత్సంతో ఆ ఏజెన్సీ ప్రాంతం విసిగి పోయింది.రోడ్డు మీదకు వస్తే లారీల స్వైర విహారానికి బెంబేలెత్తి పోతున్న పరిస్థితి,ఈ విషయం పై అధికారులుకి మొరపెట్టుకున్నారు అయిన ఎవరు పట్టించుకోలేదు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్నా వినే నాదుడే కరువయ్యాడు.స్థానిక వాసి తమ వాడు తమ కష్టాలు పూర్తిగా తెలిసిన వాడిని గెలిపించుకుంటే సమస్యలు పరిష్కారం జరుగుతాయని భావించి దుమ్ముగూడెం మండల ప్రజలు తమ ప్రాంత వాసినే గెలిపించుకోవాలని కంకణం కట్టుకున్నారు అనుకుందే తడువుగా నియోజక వర్గ అన్ని మండలాల కన్నా అత్యధిక మెజారిటీతో ఓటులు వేసి గెలిపించుకున్నారు ఆ ప్రాంత శాసన సభ్యుడిని అయిన సరే ఆయనకు కూడ తమ గోడు పట్టలేదు.లారీల బీభత్సానికి అడ్డు కట్ట వేయలేక తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు నిలయంగా ఈ మధ్య కాలంలో పలుచోట్ల ప్రాణాలు కోల్పోయిన సజీవ సాక్ష్యాలుగా మిగిలిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ప్రాణం అరచేతిలో పెట్టుకుని బ్రతుకు జీవుడా అంటూ కాలం వెళ్లబుచ్చుకుంటున్నారు ప్రాంత వాసులు...

**దుమ్ముగూడెం, 18,(డిడి9 వార్త):**

## ములుగు లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- తెలంగాణ కారణజన్ముడు కెసిఆర్
- తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకులు
- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత

4






# భూపాలపల్లి గడ్డపై రెడ్డి బ్రదర్స్ రౌడీయిజం

### సెక్యూరిటీ మాఫియా గుప్పిట్లో సింగరేణి

- శ్రీజ కంపెనీకి నిలువునా ముంచిన వైనం
- అరాచకాలకు కేరాఫ్ అడ్రస్
- కుట్రల వేట.. కూలదోసే కుతంత్రం
- ఆధిపత్య అహంకారం.. కుల పోకడల దౌర్జన్యం

12

సింగరేణి భూపాలపల్లి ఏరియాలో రెడ్డి బ్రదర్స్ సెక్యూరిటీస్ సంస్థ ఆగడాలు మిన్నంటుతున్నాయి. అక్కడ చట్టం కంటే వారి హవానే ఎక్కువగా నడుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇతర సెక్యూరిటీ కంపెనీలను కుట్రపూరిత చర్యలతో అణగదొక్కుతూ, మార్కెట్లో తమకు ఎదురులేకుండా చేసుకునేందుకు వీరు సాగిస్తున్న దందా బట్టబయలవుతోంది.

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 17 (డిడి9 వార్త):**




# ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా

## ఇసుక లారీల బీభత్సంపై కదం తొక్కిన యువత

- **పగటిపూట ఇసుక లారీల నిలిపివేస్తామన్న కలెక్టర్**
- **చర్యలు లేకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరిక**
- **సొంత మండలంలో ఎంఎల్ఏ పై తిరుగుబాటు**
- **ఎంఎల్ఏ చెప్పిన ససేమిరా అన్న స్థానికులు**



మొన్న ఈ మధ్య జరిగిన ఒక రోడ్డు ప్రమాదం అందరినీ కలచి వేసింది రోడ్లు అధ్వాన్నంగా ఉండడంతో ద్విచక్ర వాహనంలో వెళ్తున్న వాహనదారులును ఒక లారీ ఢీకొనడంతో తీవ్ర రక్తస్రావం అయి అక్కడకక్కడే ప్రాణాలు విడిచింది ఈ హృదయ విదాకర సంఘటన ప్రతి ఒక్కరిని కలిచి వేసింది అంతే కాదు తమకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన మొదలైంది దీనితో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో ఆగ్రహ జ్వాలలు రగిలాయి.ప్రాణాలు పోతున్న పట్టించుకునే నాయకుడు కానీ అధికారి కానీ లేకపోవడంతో దుమ్ముగూడెం లో యువత ఒక్కసారి గా రోడ్డు పైకి వచ్చింది, భైఠాయించింది నాలుగు గంటలపాటు రోడ్డు రవాణ స్తంభింప చేసింది.సమస్య పరిష్కరించెంత వెనుతిరిగే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.శాసన సభ్యులు సొంత మండలంలో జరిగిన ఈ ధర్నా రాస్త్రారకో చర్చనీయంశంగా మారింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలో యువత ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల మద్దతుతో గ్రామ ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున రోడ్డు పై భైఠాయించారు.ఇసుక లారీల రవాణాను వెంటనే నిలిపివేయాలి"రోడ్లు పూర్తిగా మరమ్మత్తులు చేయాలని ప్రాణాలతో చెలగాటం ఆడుకోవద్దు"అంటూ,ఇసుక వ్యాపారం పై ఉన్న మక్కువ ఎంచుకుని గెలిపించిన ప్రజల పై లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ధర్నాకు వ్యారస్థులు స్వచ్ఛందంగా పాల్గొని సంఘీభావం తెలిపి విజయవంతం చేశారు

**సుమారు నాలుగు గంటలపాటు ప్రధాన రహదారి పూర్తిగా స్తంభించింది.**

కొన్ని కిలోమీటర్ల మేరకు వాహనాలు నిలిచిపోయాయి.అయినా ప్రజలు వెనక్కి తగ్గలేదు. ఎంఎల్ఏ వచ్చి చెప్పిన వినలేదు మాకు తక్షణమే లారీలను నిలిపివేయాలని,రోడ్లు మరమ్మత్తులు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు స్థానిక తహసీల్దార్ అశోక్ కుమార్, సీఐ వెంకటప్పయ్య సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో చర్చించారు. జిల్లా కలెక్టర్ చితేష్ వి పాటిల్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావుతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.పగటిపూట ఇసుక లారీల రవాణా నిలిపివేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు.ధ్వంసమైన రహదారులకు తక్షణ మరమ్మత్తులు చేపడతామని,రవాణా నియంత్రణకు చర్యలు తీసుకుంటాం అని తెలిపారు.ఈ హామీ తర్వాత నిరసన తాత్కాలికంగా విరమించబడింది కానీ చర్యలు అమలు కాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం  అని యువత స్పష్టం చేసింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నుంచి రంగా శ్రీనివాసరావు, సీపీఎం నుంచి ఎలమంచిలి వంశీ, సీపీఐ నుంచి బొల్లోజు వేణు, ఏఎస్పీ నుంచి సొంది మల్లు దొర,టీడీపీ నుంచి కొమరం దామోదర్, బీజేపీ నుంచి గంట త్రినాథ్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ నుంచి జానీ తదితరులు పాల్గొన్నారు.

## చర్యకు ప్రతిచర్యా?

### సంఘీభావం తెలిపిన వ్యాపారులపై కక్ష సాధింపా?

### దుఖానాలను వెంటనే వెనక్కి జరపాలని హుకుం జారీ చేసిన అధికారులు

యువత,అఖిలపక్షం ఆధ్వర్యంలో జరిగిన ధర్నాకు సంఘీభావంగా దుకాణాలు మూసి పాల్గొన్న వ్యాపారులకు అధికారులు మంగళవారం షాక్ ఇచ్చారు. దుకాణాలను వెంటనే వెనక్కి జరపాలని నోటీసులు జారీ చేయడం గమనార్హం . రోడ్డు ఆక్రమణ ఉంటే చర్యలు తీసుకోవడం తప్పు కాదు. కానీ ధర్నా చేసిన వెంటనే ఇలా చేయడం కక్ష సాధింపా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

ఇసుక లారీల కారణంగా రోడ్లు పూర్తిగా దెబ్బతినడం వలన ప్రమాదాలు సంభవిస్తున్నాయని అందరికీ తెలిసినా... దుకాణాల ముందు ముగ్గులు వేసి రేపటిలోగ షాపులు జరిపివేయాలని హుకుం జారీచేశారు ...

**అదే వేగంతో రోడ్లు వేస్తారా?**

ఇసుక లారీలు నిలిపివేస్తారా?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు. ప్రతీకారం కాదు... సమస్యకు పరిష్కారం కావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఖనిలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు





- **రైతుబంధుతో దేశానికి దారి చూపిన రైతు బాంధవుడు కెసిఆర్.**
- **తెలంగాణ ఆత్మగౌరవానికి చిరునామా కల్వకుంట్ల చంద్రశేఖరుడు.**
- **ప్రజల గుండెల్లో నిలిచిన ఆత్మీయ నాయకుడు కేసిఆర్: వ్యాల్ల హరీష్ రెడ్డి.**

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 18:**

పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మహా నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మ దినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గం గోదావరిఖని ప్రధాన చౌరస్తా లో మంగళవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పేదలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాల్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్ర సంకల్పమే దీక్షగా స్వాభిమానాన్ని శ్వాసగా మార్చిన ఉద్యమ మహానేత, స్వరాష్ట్ర సాధకుడు, పేదల భవిష్యత్తుకు బాటలు వేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం ఆనందదాయకం అన్నారు. పేదల పక్షపాతిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయం దండగ అన్న వారి కళ్లు తెరిపించి రైతుబంధు పేరుతో దేశానికే దశాదిశా చూపిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. రైతుల కన్నీళ్లు తుడిచి రైతు బాంధవుడిగా ఇప్పటికీ రైతుల గుండెల్లో కొలువైన ఉద్యమ నాయకుడు కెసిఆర్ కొరకు ప్రజానికం ఎదురుచూస్తుంది అన్నారు. స్వరాష్ట్ర సంకల్పమే ధ్యేయంగా ఉద్యమాన్ని రచించి తెలంగాణ సాధించి ప్రజల గుండెల్లో తెలంగాణ 'బాపు 'గా చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. రామగుండం నియోజకవర్గం పేద ప్రజల పక్షాన కెసిఆర్ బాపుకు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్, నాయకులు మాదాసి రామ్మూర్తి వడ్డేపల్లి శంకర్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహీద్ పాషా, మాజీ కో ఆప్షన్ తస్లీమ్ భాను, మాజీ కార్పొరేటర్లు బొబ్బిలి సతీష్, ఐత శివకుమార్, బక్కి కిషన్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, కొండా సురేష్, పోయిల రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి, మెరుగు చంద్రమౌళి, చొప్పరి శ్రీనివాస్, పోలాడి శ్రీనివాసరావు, పర్స స్వాతి, కడమల్ల శ్రీహరి, నడిపెల్లి సాయి, శ్రవణ్, బొట్ల పోషం, కృష్ణస్వామి, రోడ్డ సంపత్, రంగు దుర్గ ప్రసాద్, సిగిరి రాము, సురేందర్, దిగువ యాదగిరి, మామిడాల రాము, రుద్రారపులక్ష్మి, రాజమ్మ,సుమతి, అనిల్, యుగేందర్, శ్యామ్,కందుగుల రాజు, చత్రియ కమలాస్, సాయి, శివానందం తదితరులు పాల్గొన్నారు.



# దమ్మపేట కోర్టు ప్రాంగణంలో న్యాయవాదుల దీక్ష....

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 17 (డిడి 9 వార్త)**

న్యాయవాదులపై జరిగే దాడులను ఖండిస్తూ ఈరోజు దమ్మపేట బార్ అసోసియేషన్ న్యాయవాదులు చేస్తున్నటువంటి నిరసనల కార్యక్రమానికి మద్దతుగా అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు మాజీ ఎమ్మెల్యే మెచ్చి నాగేశ్వరరావు గారు దీక్ష చేస్తున్న న్యాయవాదులు శిబిరానికి వచ్చి సంఘీభావం తెలియజేసినారు. మరియు న్యాయవాదుల యొక్క ప్రొటెక్షన్ చట్టం గురించి అసెంబ్లీలో మాట్లాడి న్యాయంవాదుల సమస్యలపై మాట్లాడుతానని మాట ఇచ్చినారు. మరి అదే విధంగా దుర్మార్గంగా న్యాయవాదులను హత్య చేసిన హంతకులను చట్ట పరంగా శిక్షించాలని . మరియు న్యాయవాదులకు తక్షణమే ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేసే విధంగా ప్రభుత్వం స్పందించాలని న్యాయవాదులు కోరినారు .ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ దమ్మపేట అధ్యక్షులు మారం సతీష్ కుమార్ బాబు ఉడతనేని శ్రీనివాసరావు, గొంది మురళీమోహన్ ,లక్కినేని నరేంద్రబాబు ,ముప్పిడి శ్యామ్ సుధాకర్, తిరణాతి సంజయ్, గద్దల అప్పారావు, గుల్ల భవాని కృష్ణ యాదవ్ , నల్లపు ఉదయ్ కుమార్, తమ బాలరాజు ,s వర్ధన్ ,మరియు మహిళ న్యాయవాది శ్వేత ఈ కార్యక్రమంలో పాల్గొని దీక్షలో పాల్గొన్నారు. మరియు ప్రొటెక్షన్ యాక్ట్ వచ్చేవరకు నిరసన చేస్తామని చెప్పినారు

## కొడంగల్ మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన

# శుభాకాంక్షలు తెలిపిన గోపి రజక



**జనగామ ఫిబ్రవరి 17(డిడి 9 వార్త ) బ్యూరో**

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టి, తన చాకచక్యంతో అనేక గ్రామాల సర్పంచ్‌లను గెలిపించి, మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన నందారం ప్రశాంత్ కష్టానికి ఈ పదవి తగిన గుర్తింపు. ప్రశాంత్ అన్న నాయకత్వంలో కొడంగల్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని, ఇది మున్సిపాలిటీలో సుపరిపాలనకు నాంది అని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కోడంగల్ పట్టణం మరింత సుందరంగా, సుభిక్షంగా మారుతుందని ఆకాంక్షిస్తూ ప్రశాంత్ అన్నకు ప్రత్యేక అభినందనలు.

ప్రజాసేవలో ప్రశాంత్ అన్న మార్కు షురూ అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

# ములుగు మాజీ సర్పంచ్ బండారు హరినాథంను కాంగ్రెస్ పార్టీని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

- **చేసిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్**
- **కాంగ్రెస్ పార్టీ నియమ, నిబంధనలను ఎవరు అతిక్రమించిన ఉపేక్షించేది లేదు...**
- **పార్టీ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తే ఎవరిని క్షమించేది లేదు...**
- **పార్టీ కుటుంబం లాంటిది అని, పార్టీని మోసం చేస్తే కుటుంబాన్ని మోసం చేసినట్టే...**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు పట్టణ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ బండారు హరినాథం ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు.

అనంతరం పైడాకుల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీని నష్టం చేసే ఎవరిని అయిన ఉపేక్షించేది లేదని, కాంగ్రెస్ పార్టీకి నియమ నిబంధనలు అనేవి ఉన్నాయని, నియమ నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన తక్షణమే పార్టీ నుండి సస్పెండ్ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మన కుటుంబంలాంటిది అని, కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని చూస్తే, మన కుటుంబాన్ని మనం దెబ్బ తీసినట్టే అని, పార్టీ లైన్ ఎవరు అతిక్రమించిన ఉపేక్షించేది లేదు అని, పార్టీలో ఉంటూ పార్టీని మోసం చేసిన వారు ఎంత పెద్దవారైనా వారిని క్షమించేది లేదని అన్నారు.

# గోవిందరావుపేటలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

బి ఆర్ ఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సాధకుడు, నవ తెలంగాణ నిర్మాణ శిల్పి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు గోవిందరావుపేట మండల కేంద్రంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మండల నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ జాతి గర్వించదగ్గ నాయకుడు కేసీఆర్ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్ర అభివృద్ధిలో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు మాట్లాడుతూ.. "సింహ గర్జనతో ఢిల్లీ పీఠాన్ని కదిలించి, కోటి రతనాల వీణను మీటిన పోరాట యోధుడు కేసీఆర్ గారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన సాహసి ఆయన. నీటి వాటా కోసం, నిధుల వేట కోసం నినాదించి, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో పచ్చని పంటలు పండించిన అపర భగీరథుడు మన కేసీఆర్. తెలంగాణ కలను సాకారం చేసిన దేవుడు ఆయన," అని కొనియాడారు...

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గోవిందరావుపేట మండల అధ్యక్షులు లకావత్ నరసింహ గారు, మాజీ జెడ్పిటిసి తుమ్మల హరిబాబు గారు, మాజీ ఎంపిటిసి స్వరూప గారు, మధుసూదన్ రెడ్డి గారు, ఈసం సమ్మయ్య గారు, భూక్య దేవ గారు, నాం పూర్ణ చందర్ గారు, భూరెడ్డి మధు గారు, లకావత్ చందూలాల్ గారు, అజ్మీర సురేష్ నాయక్ గారు, మోహన్ రాథోడ్ గారు,బాధవత్ రాజ్ కుమార్ గారు, హనుమంతరావు గారు, తాటికొండ శ్రీనివాస చారి గారు, గూడూరు శ్రీనివాసరావు గారు, అక్కినపల్లి రమేష్ గారు, అంబంటి వినయ్ గారు, బక్క సరిత గారు, ప్రకాష్ రెడ్డి గారు, వెంకన్న గారు, బత్తుల రాణి గారు, పోలిక కిరణ్ కుమార్ గారు, ధనుంజయ గారు, సంజీవ గారు, మడికొండ రమేష్ గారు, ధరావత్ పున్నం గారు, చెంచు యాకుబ్ గారు, పసుల భద్రయ్య గారు, జన్ను రాంబాబు గారు, కనకయ్య గారు, రఘు గారు, కందాల ఇంద్రా రెడ్డి గారు, కేదారి గారు, చల్ల పండు గారు, నరేందర్ గారు, కృష్ణా రెడ్డి గారు, వెంకట్ రెడ్డి గారు, ప్రవీణ్ కుమార్ గారు, అజ్మీర బిక్కు నాయక్ గారు, పల్లపు కుమార్ గారు, ఇమ్మడి రామ్ యాదవ్ గారు, రాజుగారు,మండల స్థాయి ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్ సి,&ఎస్ టి, ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్

**డిడి9వార్త / రామగుండం ఫిబ్రవరి 18:**

ఈ రోజు రామగుండం బి థర్మల్ ఉద్యోగులు (ఆర్.నె.621/ 2014)"సంక్షేమ డైరీ 2026"ని మరియు క్యాలెండర్ ను బిథర్మల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయంలో దాసరి శంకరయ్య, ఎస్ ఈ,ఆవిష్కరించినారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మామిడి మల్లేశం, అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దండగట్ల శ్రీనివాస్, జాగటి శ్రీకాంత్ కుమార్, దావుమురళీమోహన్, ఆర్.ఉప్పల్ రావు, రవి కుమార్, పవన్ కుమార్, దావు రవి పాల్గొన్నారు.

## మండలాలకు ఇంచార్జీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్

- **సర్పంచ్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే కీలకం**
- **గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీల ప్రకటన**
- **గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి**
- **కాంగ్రెస్ పార్టీ బలోపేత దిశగా ఇంచార్జులు అడుగులు వేయాలి**
- **కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు**
- **కాంగ్రెస్ పార్టీ స్థానాన్ని ప్రజల గుండెల్లో నిలిచేలా కష్టపడాలి**
- **కష్టపడితేనే పదవులు వరిస్తాయి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లాలోని అన్ని మండలాలకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మండల ఇంచార్జీలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ప్రకటించారు.

**మండల ఇంచార్జులు:**

ములుగు మండలం
బానోత్ రవి చందర్, కుంజా సూర్యా రామ్, మారం సుమన్ రెడ్డి

వెంకటాపూర్ మండలం
గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కొండం రవీందర్ రెడ్డి

గోవిందరావుపేట మండలం
బైరెడ్డి భగవాన్ రెడ్డి, ఎండి. ఇస్సార్ ఖాన్

తాడ్వాయి మండలం
గుమ్మడి సోమయ్య, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, తాజుద్దీన్

ఏటూరునాగారం మండలం
చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, అర్రెం లచ్చుపటేల్

కన్నాయిగూడెం మండలం
రేగ కళ్యాణి, అయ్యోరి యానయ్య

మంగపేట మండలం
గుడ్ల దేవేందర్, చిటమట రఘు, వసంత శ్రీనివాస్మ ల్లంపల్లి మండలం వంగ రవి యాదవ్, పల్లె జైపాల్ రెడ్డి గార్లను మండల ఇంచార్జులుగా ప్రకటించారు. మండల ఇంచార్జీలు వారి మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని, పార్టీలో ఏవైనా అంతర్గత సమస్యలు ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకువచ్చి, సమస్యలను పరిష్కరించాలని, కాంగ్రెస్ పార్టీని అన్ని విభాగాల్లో పటిష్ట పరచాలని సూచనలు చేశారు.



## అశ్వారావుపేట లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు ...

- **రైతుబంధుతో రైతుల గుండెల్లో నిలిచిన కేసీఆర్...**
- **కళ్యాణ లక్ష్మితో మేనమామగా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల సృష్టికర్త, తెలంగాణ జాతిపిత, ఉద్యమ కెరటం, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు...**
- **వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు.....**



**అశ్వరావుపేట:ఫిబ్రవరి 17(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో మన తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవనియులు కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు గారి 72 వ జన్మదిన వేడుకలను అశ్వారావుపేట లోని కాసాని.చంద్ర మోహన్ గారి ఇంటి వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వారావుపేట మండల నాయకులు.అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు పేషెంట్లుకు పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తాటి.వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ మొన్న అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసి గెలిచిన కొల్లి రవి కిరణ్, భూక్య ఉదయజ్యోతి వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి,జ్ఞాపికలను అందజేశారు.అలాగే పోటీ చేసినా అభ్యర్థులు అందరిని నిరాశ చెందవద్దని ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో గెలుపు కొరకు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జుజ్జూరి.వెంకన్న బాబు,అశ్వారావుపేట టౌన్ పార్టీ ప్రెసిడెంట్ సత్యవరపు.సంపూర్ణ,మండల నాయకులు మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి, కాసాని. చంద్రమోహన్,కాసాని. నాగ శేషపద్మ,జూపల్లి.రమణ రావు,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంక.ప్రసాద్,us ప్రకాష్ రావు,రవి కిరణ్,వగ్గెల.పూజ,మాజీ జడ్పీటీసీ సున్నం.నాగమణి, నారం.రాజశేఖర్, మోటూరి.మోహన్,బాలి కిరణ్, సోమని. రమేష్,ఆరేపల్లి. గోవింద్,చిక్కం.మాధురి చిక్కం.గోపాలకృష్ణ,స్వరూప,లక్ష్మీ,సుమలత,పార్వతి,నవీన్, గంగాధర్,ధర్మ,వెంకన్న,మరియు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ములుగు లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- **తెలంగాణ కారణజన్ముడు కెసిఆర్**
- **తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధకులు**
- **తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత**
- **బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు**
- **టిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి**
- **టిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ములుగు మండల పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ వేడుకకు ముఖ్యఅతిథిగా టిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తదనంతరం ములుగు ఆసుపత్రి లో పండ్ల పంపిణీ చేయడంతో పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్న ములుగు నీ జిల్లా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది అని అన్నారు.



ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి, దొడ్డిపెల్లి రఘుపతి, ఆకుతోట చంద్రమౌళి, కాకీ పురుషోత్తం, బేతి సతీష్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ములుగు మున్సిపాలిటీ కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు, గోనెల భారత్, రేసోజు పద్మ, వేణుచారి బైకని అనూష, సాగర్ సర్పంచులు భూక్యా అమర్ సింగ్, రమేష్, ఉప సర్పంచ్ అన్న తిరుపతి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గరిగ రఘు, ముంజల బిక్షపతి, కొల్ల వెంకన్న, పైడిమల్ల భాస్కర్, మాదం సాగర్, నాజర్ ఖాన్, అంకుస్, యూనిస్, టిఆర్ఎస్వి జిల్లా ఇంచార్జి కొనుకటి ప్రశాంత్, కొమరం సిద్దు, రాజేష్, కుమార్ పాడియా, చంటి శివ, కిషోర్ పాల్గొన్నారు.

## నాయీబ్రాహ్మణులు సంఘటితం కావాలి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

నాయిబ్రాహ్మణ సంఘం ములుగు జిల్లా విస్తృత స్థాయి సమావేశము జిల్లా కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవణములో సత్యనారాయణ, అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న జిల్ల గౌరవ అధ్యక్షులు జంపాల రవీందర్ మాట్లాడుతూ ఐకమత్యం తో ముందుకు వెలితే సమస్యల పరిష్కారం సులువుగా మారుతుంది అన్నారు. ఆధునిక పోకడలతోని కార్పొరేట్ యాజమాన్యాలు, మరియు ఇతర కులాల ద్వారా పట్టణాలలో, దేవాలయాలు, జాతరలలో వృత్తి పైన దాడి జరుగుతుంది అన్నారు. కనుక అందరూ అప్రమత్తతతో అయిఖ్యం కావలసిన అవసరం అత్యంత ముఖ్యం అన్నారు. కనీసం కమ్యూనిటీ హాల్స్ కూడా సాదించుకోలేక పోయామన్నారు. అనేకమంది



నిరుపేదలకు నివాసగ్రుహాలు ప్రభుత్వం ద్వారా సాదించుకోవలసిన అవసరం ఉంది అన్నారు. పేరుకే ఫెడరేషన్ ఉంది. కానీ ఒక్క రూపాయి కూడా అందులో ఉండదు కనుక దాని ద్వారా మోడరన్ సెలూన్స్, బ్యూటీపార్లర్లు, నిర్మాణాలకు పెద్ద మొత్తాలు సబ్సిడీఋణాలు అందించాలని డిమాండ్ చేసారు. అందుకోసం ములుగు జిల్లాలోని అన్ని మండలాలలో, మరియు, గ్రామ, పట్టణ, కమిటీలు ఏర్పాటు చేయాలని అనంతరం జిల్లా కమిటీని కూడా ఏర్పాటు చేసుకోవాలని అందుకు సంఘం ప్రతినిధులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్, గా ఎన్నికైన జంపాల ప్రభాకర్, వార్డ్ మెంబర్లు గా ఎన్నికైన జంపాల శేఖర్, జంపాల అనిల్ లను ఘనంగా సన్మానించుకోవడం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్నవారు సంఘం జిల్లా అధ్యక్షులు జంపాల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి మల్యాల రాంచందర్, గౌరవ సలహదారు మద్దూరు రాములు, మిద్దెమీది సహదేవ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుకొండ శరభంధం, ముత్యాల రాజు, ములుగు పట్టణ కమిటీ అధ్యక్షులు మంథల సంపత్,వేల్పుకొండ సతీష్,ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, మండల నాయకులు,ఓదెల శ్రీనివాస్, శ్రీనివాస్, శ్రీనివాస్, సంపత్, కుమార్, ప్రవీణ్, శేఖర్, ముత్యాల ప్రకాష్, వెంకటేష్,సంతోష్, మద్ధూరు రాజు, శైలజ, మురహరి రాము,ముత్యాల ప్రకష్, ముఖేష్, రమేష్,తదితరులు పాల్గొన్నారు.





## లక్కీ డ్రాతో కాంగ్రెస్ ఖాతాలోకి తొర్రూరు మున్సిపాలిటీ

- **చైర్మన్‌గా శ్రావణ్ – వైస్ చైర్మన్‌గా సోమ రజనీ ఎన్నిక**

**పాలకుర్తి ఫిబ్రవరి 17(డిడి 9 వార్త)**

తొర్రూరు మున్సిపాలిటీలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు ఉత్కంఠభరితంగా సాగాయి. ఇరు వర్గాల మధ్య ఓట్ల సంఖ్య సమంగా రావడంతో చివరికి లక్కీ డ్రా నిర్వహించగా కాంగ్రెస్ అభ్యర్థులకు అదృష్టం కలిసి వచ్చింది చైర్మన్ పదవికి జరిగిన ఎన్నికలో ఓట్లు సమానంగా రావడంతో అధికారులు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రాలో శ్రావణ్ పేరు రావడంతో ఆయన చైర్మన్‌గా ఎన్నికయ్యారు. అదే విధంగా వైస్ చైర్మన్ ఎన్నికలో కూడా సమాన పరిస్థితి నెలకొనగా, లక్కీ డ్రా ద్వారా సోమ రజనీ విజయం సాధించారు. ఈ పరిణామంతో మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఖాతాలోకి చైర్మన్ పదవి చేరింది. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కొత్తగా ఎన్నికైన చైర్మన్ శ్రావణ్ మాట్లాడుతూ, "తొర్రూరు అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం" అని తెలిపారు. వైస్ చైర్మన్ సోమ రజనీ కూడా ప్రజలకు న్యాయం చేసే విధంగా పనిచేస్తామని చెప్పారు. లక్కీ డ్రా ద్వారా నిర్ణయం కావడంతో ఈ ఎన్నికలు జిల్లాలో చర్చనీయాంశంగా మారాయి



## ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే శిబిరం..

**ఫిబ్రవరి 17 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలోని ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సెక్టార్ పరిధిలోని ఆలుబాక, తిప్పాపురం, వీరభద్రారం సబ్ సెంటర్లో ఉచిత మొబైల్ ఏఐ చెస్ట్ ఎక్సరే స్క్రీనింగ్ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా అధికారి డాక్టర్ గోపాలరావు మరియు క్షయ నియంత్రణ ప్రోగ్రాం అధికారి చంద్రకాంత్ సూచనల మేరకు జరిగింది. ఈ శిబిరంలో మొత్తం 66 మందికి .ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ సాంకేతికతతో చెస్ట్ ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. ముందస్తుగా సమాచారం అందించి అనుమానుతుల నుండి తెమడ (స్పటం) నమూనాలను సేకరించారు. శిబిరానికి హాజరైన వారికి క్షయ రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, జ్వరం, దీర్ఘకాలిక దగ్గు వంటి లక్షణాలు ఉన్నవారు తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆధునిక ఏ. ఐ టెక్నాలజీతో కేవలం ఐదు నిమిషాల్లో ఎక్సరేపరీక్ష పూర్తి అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీ ఎలిమినేషన్ ఇండియా జిల్లా కోఆర్డినేటర్ టి. రాజు, ఎక్స్రే టెక్నీషియన్ సంతోష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, టీవీ సూపర్వైజర్లు వెంకటేశ్వరరావు, కోటిరెడ్డి, రామలక్ష్మి, రాజేష్ , మోహన్ కృష్ణ, భూపతిరావు, ధనలక్ష్మి తదితర ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

- **జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ఫిబ్రవరి 17వ తేదీ నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి ములుగు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం మరియు తెలంగాణ మోడల్ స్కూల్ బండారుపల్లి పాఠశాలలను పరీక్ష నిర్వహణ సమయంలో ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రీ ఫైనల్ పరీక్షలు అనేవి వార్షిక పరీక్షలకు ప్రాక్టీస్‌గా మరియు పరీక్ష సమయం సర్దుబాటు చేసుకోవడానికి మరియు ఏఏ అంశాల నుండి ప్రశ్నలు ఎక్కువగా వస్తాయి, ఏ పాఠ్యాంశాలపై మరింత శ్రద్ధ పెట్టాలి అనే అవగాహన కోసం ఉపయోగపడుతుందని విద్యార్థులు ఈ పరీక్షలు సరిగా రాసి వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యేలా, ప్రతి విద్యార్థి పరీక్షలకు హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని వారు అన్నారు. మరియు ఒక పరీక్ష పూర్తికాగానే వెంటనే ఆ సబ్జెక్టు యొక్క ఉపాధ్యాయుడు విద్యార్థుల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేసి రికార్డులలో నమోదు చేయాలని మరియు ప్రీ ఫైనల్ పరీక్షలు పూర్తయిన అనంతరం విద్యార్థి వారీగా సంబంధిత సబ్జెక్టులలో విద్యార్థులు చేసిన తప్పులను విద్యార్థులకు అర్థమయ్యేలా సవరించి ప్రశ్నాపత్రాన్ని విశ్లేషించాలని అన్నారు. మరియు విద్యార్థులు అలాంటి తప్పులు మళ్ళీ చేయకుండా వార్షిక పరీక్షలలో 100% ఫలితాలు సాధించుటకు తగిన తర్ఫీదును ఇవ్వాలని, ప్రీ ఫైనల్ ఫలితాలలో తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి అదనపు తర్ఫీదును మరియు మార్గదర్శకత్వం చేయాలని వారు అన్నారు. జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు ద్వారా అందజేయబడినటువంటి 50 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తూ క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయుల సృజనాత్మకతను జోడిస్తూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని, ప్రత్యేక తరగతులను విధిగా నిర్వహించాలని మరియు ప్రత్యేక తరగతుల సమయంలో జిల్లా పరిషత్, ప్రభుత్వ మరియు మోడల్ స్కూల్ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేయాలని వారు అన్నారు.



## రెవెన్యూ శాఖలో కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించాలి

- **ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం**
- **కంప్యూటర్ ఆపరేటర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి**
- **ములుగు జిల్లా అధ్యక్షుడు బి. రమేష్**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గత వారం సీసీఎల్ఏ కార్యాలయం నుండి జారీ చేయబడిన మెమో ప్రకారం రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్ల సేవలను నిలిపివేయాలని ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న సుమారు 632 మంది టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు మరియు ములుగు జిల్లాలో పనిచేస్తున్న (11 ) మంది వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. ఈ సందర్భంగా, గత ప్రభుత్వాలచే నియమించబడిన టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ఎంతో కాలంగా రెవెన్యూ శాఖలో నిరంతరాయంగా సేవలు అందిస్తూ శాఖ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నామని మాలో చాలా మంది వయోపరిమితి దాటిపోయినందున ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు కూడా అర్హత కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని వివరించారు. ముఖ్యంగా, ఈ (632) మంది సిబ్బంది మరియు వారి కుటుంబాల సామాజిక భద్రత, ఆర్థిక స్థిరత్వం మరియు జీవనోపాధి పూర్తిగా ఈ ఉద్యోగంపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో, వారి సేవలను నిలిపివేయడం వలన తీవ్రమైన ఆర్థిక మరియు సామాజిక సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని విన్నవించుకోవటం జరిగినది. ఈ కార్యక్రమంలో టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లు ములుగు జిల్లా, బి రమేష్, వెంకటాపూర్ జి అన్నపూర్ణ , ములుగు, యం. ప్రశాంత్ కలెక్టరేట్ ములుగు, యస్ రవి ములుగు , కె.సాయి గౌతమ్ యస్ యస్ తాడ్వాయి , నరేందర్, శ్రీనివాస్ , మరియు వివిధ కలెక్టరేట్ , మండల ఆపరేటర్లు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

తెలంగాణ తెచ్చిన మహానేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు



వెంకటాపూర్ మండలం తాళ్ళపాడు సెంటర్‌లో మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర సాధనకు అహర్నిశలు శ్రమించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహానేత, భారత రాష్ట్ర సమితి స్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ చూపిన దీక్ష, పట్టుదల, త్యాగాలు రాష్ట్ర చరిత్రలో స్వర్ణాక్షరాలతో నిలిచిపోతాయని అన్నారు. ఒకే లక్ష్యంతో కోట్లాది ప్రజలను ఏకం చేసి, పార్లమెంట్‌లో తెలంగాణ సాధనకు కట్టుబడి నిలిచిన నేతగా ఆయనను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా అభివృద్ధి, సంక్షేమం అనే ద్వంద్వ లక్ష్యాలతో అనేక పథకాలను అమలు చేసి దేశానికి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరా పెన్షన్లు, కాళేశ్వరం ప్రాజెక్ట్ వంటి పథకాల ద్వారా గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, మహిళా సాధికారతకు బాటలు వేశారని తెలిపారు. తాళ్ళపాడు సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, యువజనులు, అభిమానులు పాల్గొని కెసిఆర్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచి, తెలంగాణ నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తెలంగాణ కోసం పోరాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కెసిఆర్ ఆయురారోగ్యాలతో ఉండి, మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవ చేయాలని ఈ సందర్భంగా అందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గై అశోక్ పాలంపేట సర్పంచ్ చల్లగొండ రాజు, కాసర్ల కుమార్ గ్రామ కమిటీ అధ్యక్షులు నర్ర భద్రయ్య చిక్కుల కళ్యాణ్ గోపి నాయకులు నూనె రమేష్, రాజేందర్, తోట సంపత్, అలీ మియా, ప్రసాద్ రెడ్డి, బోయిన్ సదయ్య, రవి, మాజీ సర్పంచులు ఉపసర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జెడి మల్లంపల్లి మండల కేంద్రంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జెడి మల్లంపల్లి మండలం కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ గారి 72వ పుట్టినరోజు వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ మరియు సర్పంచులు, ఆకుల మల్లేష్, కార్తీక్, ప్రస్తుత వార్డ్ మెంబర్లు, మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## సెక్రటరీ ఇన్ ఫిషర్మెన్ కాంగ్రెస్ అఫ్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పదవి కి రాజీనామా చేసిన గోల్కొండ రవి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మల్లంపల్లి మాజీ సర్పంచ్ గోల్కొండ రవి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలోని ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రటరీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో దివంగత కాంగ్రెస్ నాయకుడు నల్లెల్ల కుమారస్వామి చొరవతో ఫిషర్మెన్ స్టేట్ సెక్రటరీ పదవి బాధ్యతలు చేపట్టినట్టు గా, సుదీర్ఘ కాలం సీతక్క అనుచరుడిగా పార్టీ కోసం పని చేసిన



నేపథ్యమున్న సీనియర్ నాయకుడు గోల్కొండ రవి అనేక కారణాల రీత్యా తన పదవికి రాజీనామ చేస్తున్నట్లు తెలిపారు.



## తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో బొల్లం అజెయ్

**జనగామ ఫిబ్రవరి 17 (డిడి 9 వార్త) బ్యూరో**

ఈరోజు వెల్ది గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో *మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్ * ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల బాలరాజు వార్డు సభ్యులు నాగరాజు కావటి చెందు,ఆధ్వర్యంలో జడ్పీటీసీ చేతుల మీదుగా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, మండల సీనియర్ నాయకులు దున్నపోతు సత్తయ్య, జీడికొండ శ్రీనివాస్, బోయిన యాదగిరి, కల్పగురి హరినాథ్, పేర్ని ప్రసాద్, మరకలు మహేందర్, పేర్నల్ లెనిన్, షాత్రాశి నరేష్, కథునూరి శేషీ , బల్ల కాడి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు





# గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ లదే పాత్ర కీలకం

- **బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి**
- **గ్రామపంచాయతీల నిర్వహణకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని,గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర కీలకంగా ఉంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో నూతనంగా ఎన్నికైన ములుగు,వెంకటాపూర్,మల్లంపల్లి, గోవిందరావుపేట 4 మండలాల సర్పంచ్ లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ప్రారంభానికి మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్ట్ తయారీ ,తడి చెత్త పొడి చెత్త నిర్వహణ స్టాల్ లను మంత్రి పరిశీలించారు. అనంతరం ములుగు,మల్లంపల్లి మండలకు చెందిన 75 మంది లబ్ధిదారులకు మంత్రి సీతక్క కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు అని, గ్రామాలు అభివృద్ది చెందాలంటే సర్పంచుల పాత్ర కీలకంగా ఉంటుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం పై తప్పనిసరిగా అవగాహన ఉండాలని, పాలకులుగా ఉంటూ సేవకులుగా ప్రజలకు సేవ చేయాలని అన్నారు. గ్రామాల లో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూడాలని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులకు అందరికీ ఉపయోగపడే పనులకు ఖర్చు చేయాలని,గ్రామ అభివృద్ధి పై పాలక మండలి ఆధ్వర్యం లో గ్రామ సభలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకం లో కార్మికుల సంఖ్య పెంచేలా చూడాలని అన్నారు.సుమారు 500 కోట్ల రూపాయల నిధులను గ్రామ పంచాయతీలకు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు ఎలాంటి మౌలిక వసతులు కల్పించాలి అనే అంశాల పై ప్రత్యేక బృందాలతో సర్వే నిర్వహించడం జరుగుతుందని, సర్పంచులకు మరిన్ని అదనపు బాధ్యతలు కల్పించి బాల్యవివాహాల నిర్మూలన, గ్రామాలలోని అత్యంత పేదరిక లో ఉన్న వారిని గుర్తించడం,మహిళ సంఘాలను ప్రోత్సహించడం, అభివృద్ధి పై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. శిక్షణ తరగతులకు విచ్చేసిన నూతన సర్పంచులకు పంచాయతీ రాజ్ చట్టం గూర్చి,అదేవిధంగా సర్పంచుల విధులు వారి బాధ్యతలపై ఐదు రోజులపాటు స్పష్టమైన అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి జిల్లా పంచాయతీ అధికారి, ఆత్మ కమిటీ చైర్మన్ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మున్సిపల్ కాంగ్రెస్ కైవసం

- **ఎట్టకేలకు ధర్మం గెలిచింది - పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి**

**పాలకుర్తి ఫిబ్రవరి 17(డిడి 9 వార్త)**

తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సాధించి పాలనను కైవసం చేసుకుంది. మున్సిపల్ చైర్మన్‌గా తూనం శ్రవణ్ కుమార్, వైస్ చైర్మన్‌గా సోమా రజిని రాజశేఖర్ ఎన్నికయ్యారు విజయం అనంతరం గెలిచిన అభ్యర్థులను సన్మానించి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి, వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. విజయం సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేస్తూ “చివరికి ధర్మం గెలిచింది” అని వ్యాఖ్యానించారు అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే కలిసి తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా కార్యకర్తలతో కలిసి విజయోత్సాహం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలు జరిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ — తొర్రూరు ప్రజలు ఇచ్చిన తీర్పు ప్రజాస్వామ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి ఇచ్చిన మద్దతుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ



సమగ్ర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పట్టణ సమస్యల పరిష్కారం కోసం కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ సమర్థంగా పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రతి వర్గానికి అందుబాటులో ఉండే విధంగా పాలన కొనసాగించాలని సూచించారు. తొర్రూరు పట్టణాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు





# దళిత మహిళపై దాడి చేస్తారా

- పల్లా రాజేశ్వర్ రెడ్డి అగ్రంహం
- భుజం పట్టుకుని కిందకు ఒత్తడం సమాజానికి అవమానం
- తక్షణమే నిందితులను అరెస్ట్ చేయాలి
- వారి పై కేసులు వెంటనే నమోదు చేయాలి
- మహిళా రక్షణ చట్టాలు, ఎస్సీఎస్టీ చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి
- ప్రజాప్రతినిధ్యం చట్టం ప్రకారం కూడా విచారణ జరపాలి
- పూర్తి స్థాయి ఫిర్యాదు చేసాం.. వీడియో ఆధారాలు ఉన్నాయి.
- అరెస్టులు వెంటనే చేయకపోతే జనగామ ప్రజల ఆగ్రహం ఉధృతం అవుతుంది.
- దాడి ఘటన పై జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ ఫిబ్రవరి 17 (డిడి 9 వార్త)**

దళిత మహిళా కౌన్సిలర్‌పై జరిగిన దాడి ఘటనపై జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ ఓట్లను దౌర్జన్యంగా అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు.

మా అభ్యర్థికి ఓటు వేయనీయకుండా బెదిరింపులకు దిగారు. మా అక్క మంజుల గారి భుజాన్ని బలంగా గుంజి చేయి లేపకుండా చేశారు.

అక్కడ అడ్డంకులు లేకపోయి ఉంటే మాకే స్పష్టమైన మెజారిటీ వచ్చేది. కానీ మెజారిటీ రానివ్వకుండా డ్రా లెక్కన తీసుకెళ్లి తొందరపాటుగా గెలిచినట్లు ప్రకటించడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమే అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

అదేవిధంగా మహిళపై దాడి చేయడం సాధారణ విషయం కాదని, భుజంపై చేయి వేసి కిందకు ఒత్తడం ఘోరమైన చర్య అని అన్నారు. ప్రస్తుతం దాడి కారణంగా మహిళా కౌన్సిలర్ చేయి తీవ్రంగా వాపుతో ఉండి లేవనీయని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన కరణాకర్ రెడ్డి, మారబోయిన పాండులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జనగామ పట్టణానికి చీడలుగా మారారని తీవ్రంగా విమర్శించారు. ప్రజాప్రతినిధ్యం చట్టం, మహిళా రక్షణ చట్టాలు, ఎస్సీఎస్టీ చట్టాల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని పోలీసులను కోరారు. మేము ఇప్పటికే పూర్తి స్థాయి ఫిర్యాదు ఇచ్చాం. ఘటన మొత్తం వీడియో రికార్డు ఉంది. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి . మైనారిటీ మహిళపై జరిగిన ఘటనలో కూడా పోలీసుల నిర్లక్ష్యం స్పష్టమైందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని, ఎన్నికలను రద్దు చేసి న్యాయం చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు

# పంచాయితీ కార్మికుల పని దోపిడి...

- మూడు నెలలుగా రానీ జీతభత్యాలు..*
- కుటుంబాలు గడవని కార్మికుల కష్టాలు సరుకులు వైద్య ఖర్చులకు విలవిలలాడుతున్న కార్మిక కుటుంబాలు..

**అశ్వరావుపేట:ఫిబ్రవరి 17(డిడి 9 వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికులు జీతభత్యాలు లేక విలవిలలాడుతున్న పరిస్థితులు. గత రెండు సంవత్సరాలుగా పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఇబ్బంది పడిన కార్మికులు కొత్తగా పంచాయతీల సర్పంచులు ఎన్నికైన తీరని కష్టాలు, పిల్లల చదువులకు వైద్య ఖర్చులకు కుటుంబాలు గడపడానికే ఇబ్బంది అవుతుందని కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మా శ్రమని గుర్తించి మాకు నెల నెల జీతభత్యాలు వచ్చే విధంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారికి, పంచాయతీ శాఖ మంత్రివర్యులు సీతక్క గారికి మా జిల్లా తరఫున మా కార్మికులు జీతభత్యాలు వచ్చే విధంగా చూడాలని, మా కష్టం తెలిసిన మంత్రివర్యులు మమ్మల్ని గుర్తించి సహాయం కొరకు విన్నవించుకుంటున్నాం. అదేవిధంగా పంచాయతీ ఎకౌంట్లో కార్మికుల



జీతభత్యాలు కాకుండా ప్రభుత్వం కార్మికుల ఎకౌంట్లో జీతాలు పడేవిధంగా ప్రభుత్వం సొరవ తీసుకోవాలని తెలంగాణ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాదగిరి వెంకటప్పయ్య ,మరియు జిల్లా అధ్యక్షులు, పంచాయతీ కార్మికులు, డి డి 9 వార్త కు మంగళవారం తెలియజేశారు. తక్షణమే మా జీతభత్యాలు మా అకౌంట్లోకి వచ్చే విధంగా ప్రభుత్వం సొరవ తీసుకోవాలని తెలంగాణ సిఐటియు యూనియన్ సభ్యులు మాట్లాడారు.

# మానవహక్కుల అవగాహన సమావేశం..

- పాల్గొన్న మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ళ భద్రయ్య..



**ఫిబ్రవరి 17 డిడి9 వార్త వెంకటాపురం.**

కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో, మానవ హక్కుల కమిటీ సహకారంతో మానవ హక్కులపై అవగాహన సమావేశం వెంకటాపురం కాఫెడ్ సంస్థ ప్రాంగణంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సమావేశానికి మానవహక్కుల కమిటీ రాష్ట్ర,జిల్లా,మండల స్థాయి సభ్యులు మరియు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య గారు తమ బృందంతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు హరీకృష్ణ, మండల కమిటీ అధ్యక్షులు జయరాజు,జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఈసీ మెంబర్ ఏడుకండలు, మంగపేట మండల అధ్యక్షులు మరియు వారి బృందం,అలాగే వెంకటాపురం మండల మానవ హక్కుల సంఘం మండల అధ్యక్షులు మరియు వారి బృందం ఈ సమావేశంలో హాజరయ్యారు. కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు మాట్లాడుతూ, మానవహక్కులు ప్రతి ఒక్కరికీ సమానంగా వర్తిస్తాయని,అవి ఎక్కడ ఉల్లంఘించబడినా వాటికి వ్యతిరేకంగా చట్టపరంగా పోరాడే హక్కు ప్రతి వ్యక్తికి ఉందని తెలిపారు.ప్రజలు తమ హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. మానవహక్కుల కమిటీ అధ్యక్షులు మొగుల్ల భద్రయ్య గారు మాట్లాడుతూ, మానవహక్కుల ఉల్లంఘనలు చాలా వరకు కుటుంబ స్థాయిలోనే ప్రారంభమవుతున్నాయని, ప్రతి కుటుంబంలో పరస్పర గౌరవం, సమానత్వం ఉంటే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఎక్కడైనా మానవహక్కులు ఉల్లంఘించబడితే తమ కమిటీ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడుతుందని తెలిపారు. ఈ సమావేశానికి సుమారు 350 మంది ప్రజలు హాజరై మానవహక్కులపై అవగాహన పొందారు. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమం ద్వారా సమాజంలో మానవ హక్కుల పట్ల చైతన్యం పెంపొందించడంలో కాఫెడ్ సంస్థ మరియు మానవహక్కుల కమిటీ కీలక పాత్ర పోషించాయి.



# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ 2026 డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**మణుగూరు. ఫిబ్రవరి 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో మంగళవారం నాడు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (TWJF) ఆధ్వర్యంలో ప్రచురించిన 2026 సంవత్సర డైరీని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సేవలను అభినందిస్తూ, సమాజ సమస్యలను ప్రజల ముందుకు తీసుకురావడంలో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ మెంబర్, చిర్రా శ్రీనివాస్ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, స్థానిక జర్నలిస్టులు మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.



# తుమ్మలను కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే రాఘమై మరియు నూతన మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు....

- సత్తుపల్లి గ్రీన్ అండ్ క్లీన్ సిటీగా ఉండాలి.
- మంత్రి తుమ్మలకు ధన్యవాదాలు తెలిపిన సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు...
- మంత్రి తుమ్మలను కలిసిన సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై...

**అశ్వరావుపేట:ఫిబ్రవరి17(డిడి 9 వార్త)**

దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఈరోజు ఉదయం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారినీ సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై సారధ్యంలో సత్తుపల్లి నూతన మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిశారు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహనా బేగం ను మరియు వైస్ చైర్మన్ సుమలత తోపాటు మిగతా కౌన్సిలర్లు కూడా మంత్రి తుమ్మల అభినందించారు. కరీంనగర్ ఇంచార్జ మంత్రిగా ఉన్న తుమ్మల గారు బిజీగా ఉన్న సత్తుపల్లి ప్రచారానికి వచ్చి తమ తరఫున ప్రచారం నిర్వహించినందుకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమై, మరియు ఇతర కౌన్సిలర్లు తుమ్ములకు తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మరియు డాక్టర్ రాఘమై కౌన్సిలర్లతో సమావేశం నిర్వహించారు ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన సత్తుపల్లి పట్టణం ఎప్పుడు గ్రీన్ అండ్ క్లీన్ గా ఉండాలని ప్రజలకు మౌలిక వసతులను కల్పించాలని త్రాగునీరు పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని మంత్రి తుమ్మల ఆదేశించారు పదవులను బాధ్యతతో పనిచేస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ప్రభుత్వ పరకాలను ప్రజలకు సక్రమముగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల వారిని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# పనులు మొదలుపెట్టిన సాగి!!

- ప్రజా సమస్యలపై మొదటి రోజే ఫోకస్
- మోడల్ డివిజన్ గా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి
- 49వ డివిజన్ ను రామగుండానికి ఐకాన్ గా తీర్చిదిద్దుతా
- కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్

**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 17 (డిడి9 వార్త):**

రామగుండం నగరపాలక సంస్థ 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ పదవీ బాధ్యతలు చేపట్టిన మొదటి రోజు నుండే ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి పనులు ప్రారంభించారు. తన డివిజన్‌ను నగరంలోనే ఒక 'మోడల్ డివిజన్'గా తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఇందుకోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. స్థానిక ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల కల్పనలో రాజీ పడకుండా ముందుకు సాగుతామని, 49వ డివిజన్‌ను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మొత్తానికే ఒక ఐకాన్‌గా నిలబెడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, వీధి దీపాల ఏర్పాటు, అంతర్గత రహదారుల మరమ్మతులకు అధిక ప్రాధాన్యత ఇస్తామని పేర్కొంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతను పాటిస్తూ, పారదర్శకమైన పాలన అందిస్తానని, డివిజన్ ప్రజల సహకారంతో రామగుండం నగరంలోనే అత్యుత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానని సంతోష్ రావు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకుంటున్న ఆయన చొరవ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# భక్తుల ఆరోగ్యం బాగుండాలె..!

- మేడారం ఏరియలో అడుగడుగునపనుల పరశీలన,,,
- భక్తులకోసం చేసిన ఇప్పపూల ప్రసాదం పరశీలన,,,
- పారిశుధ్య పనులు బాగున్నా యని వెంకయ్యకు కితాబు,,,
- పనులు అసంపూర్తిగ ఉండొద్దని అధికారులకు ఆదేశం,,,,
- శిశుసంక్షేమ,, పంచాయతీరాజ్ శాఖల మంత్రిసీతక్క,,

**ఏటూరునాగారంక్రైం డిడి9వార్త ఫిబ్రవరి 17**



సమ్మక్కసారలమ్మ దేవతల దర్సనాలకు వచ్చేభక్తుల ఆరోగ్యం బాగుండాలని సీతక్క అన్నారు, మేడారంలొ మంగళవారం పర్యటించారు గద్దెలచుట్టు,,కళ్యాణమండపం,,ఐ టి డి ఏ క్యాంపుకార్యాలయం,,చిలకలగుట్టరోడ్డు,,గద్దెలముందు బాగం,,జంపన్నవాగు,,కొత్తూరు, గద్దెల ఆవరణలో భక్తులకు విక్రయిస్తున్న ఆమ్మవార్ల ప్రసాదం (ఇప్పపూవ్వు)ను పరశీలించారు,,సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు,,గోవిందరాజులను దర్సించుకున్నారు,,మంత్రి జాతర పరిసరాలను పరశీలించడం అధికారుల్లొ అలజడి మొదలైంది

**కొనసాగుతున్నభక్తులరాక,,!**

మహజాతర ముగిసి పక్షరోజులు దాటుతున్నప్పటికి భక్తులు ఆర్టిసిబసులలో మేడారం సందర్సిస్తున్నారు ఈసారీభక్తుల రద్దీపెరిగింది, ఇసుకపోస్తెరాలని విధంగా భక్తులు కనివిని ఎరుగనివిధంగా వస్తున్నారు తాగునీరు, పారిశుద్యం, అందుబాటులొ ఉండాలన్నారు,,ఏదోజాతర అయిపోయింది ఇక భక్తులతొ పనేముంది సౌకర్యాలను గాలికొదిలితె బాగుండదని మంత్రి హెచ్చరించారు,,పారిశుద్యపనులు బాగున్నాయని డి పి ఓ వెంకయ్య జాతరలొ పర్యటిస్తున్నారు,,కార్యదర్సులు జిల్లా,, మండలాల వారిగా పంచాయితీ అధికారులు పనులు చేపిస్తూ,,రోడ్లవెంబడి బ్లీచింగు చల్లించడం,,ఫినాయిల్ స్ప్రేచేయించడం ఈగలు,,దోమలు ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవడం ఎంతొబాగుందని కితాబు ఇచ్చారు,,ఇప్పపూవ్వు ప్రసాదం బాగుందన్నారు విక్రయం ఏవిధంగా జరుగుతుందని అడిగితెల్సుకున్నారు తాడ్వాయి ఎస్సై జగదీష్ పోలీసులు కాంగ్రేసు నాయకులు, జిల్లాప్రసిడెంట్ పైడాకుల అశోక్ ,ధ్రరామాలయ మేడారం చైర్మెన్ రవీందర్ నాయక్ ,సరంపంచు పీరీలభారతివెంకన్న,,పులిసంపత్ బత్తినిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ పుట్టినరోజు వేడుకలు..

- పాల్గొన్న బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి.
- బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడు గంప రాంబాబు..
- అధికార ప్రతినిధి దర్రా దామోదర్, ఉద్యమ నాయకుడు చిడం రవికుమార్.



**ఫిబ్రవరి 17 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద ఈరోజు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేసి కే.సి.ఆర్ ఫోటో కి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు

గొడవర్తి నరసింహమూర్తి మాట్లాడుతూ..2001 వ సంవత్సరంలో పార్టీ పెట్టి తెలంగాణ సాధన కోసం ఉద్యమం చేపట్టి తెలంగాణను సాధించిన నాయకుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసిఆర్ 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రపంచ పటంలోనే నెంబర్ వన్ తెలంగాణగా తీర్చిదిద్దిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది మన కేసీఆర్ అని తెలియజేశారు. అనంతరం మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ కెసిఆర్ అంటేనే త్యాగాలు కదా ఆయన త్యాగం చేయని పదవి లేదు అని తెలంగాణ సాధన కోసం డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా, ఎమ్మెల్యే పదవికి రాజీనామా, ఎంపీ పదవికి రాజీనామా మరియు కేంద్రమంత్రి పదవికి తృణపాయంగా రాజీనామా చేసి తెలంగాణ ప్రజల ఆకాంక్ష కొరకు ఐదు సార్లు పదవి త్యాగాలు చేసిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే మన భారతదేశంలో అది కేసిఆర్ ఒక్కరే 5 సార్లు ప్రజల కోసం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పదవి త్యాగం చేసి ఢిల్లీ ప్రభుత్వాన్ని పెద్దలను ఒప్పించి మెప్పించి ఢిల్లీ మెడలు వంచి చావు నోట్లో తల పెట్టి అమరణ నిరాహార దీక్ష చేసి తెలంగాణను సాధించిన ఉద్యమ నాయకుడు అని తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అక్కడున్నటువంటి రోగులకు పలు రకాల పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్, సీనియర్ నాయకులు వేల్పూరి లక్ష్మీనారాయణ , ఉద్యమ నాయకులు చిడెం రవి కుమార్, ముడుంబా శ్రీనివాస్, సీనియర్ నాయకులు శాంతమూర్తి యాదవ్, సర్పంచులు పూజారి ఆదిలక్ష్మి, డి రమ్య, సోలం ఓంపతి, మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి, మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ, వి ఆర్ కె పురం ఉపసర్పంచ్ పూనెం రాజేశ్వరి, యువ నాయకులు బట్ట నాగేంద్ర, మాచర్ల నాగేశ్వరరావు, యూత్ అధ్యక్షులు నాని, వేల్పూరి రవి, నామన సాయి, తుమ్మ రామకృష్ణ, జక్కుల సమ్మయ్య, బొల్లె శంకర్రావు,కిరణ్, బొల్లె సిన్ని, కన్నారెడ్డి, మాంతయ్య పాల్గొన్నారు.



# ఆత్మడైరెక్టర్ గ మర్రినరేష్ కు గనంగ సన్మానం,,,!!

- కష్టపడిన కాంగ్రేసు నాయకుల కు కార్యకర్తలకు ఆదుకోవడం
- కాటాపుపురంలొ మర్రినరేష్ కు ఘనస్వాగతం,,,

**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త పిబ్రవరి 17**

ఆత్మడైరెక్టర్ గ ఎన్నికైన మర్రినరేష్ కు ఘనస్వాగతం పలికారు మండలంలోని కాటాపురంకు చెందిన మర్రినరేష్ కాంగ్రేసు పార్టిలొ అందిస్తున్న సేవలను గుర్తించిన మంత్రిసీతక్క జిల్లా అధిస్టానాన్ని ఆదేశించారు ఈక్రమంలొ ఆత్మ డైరెక్టర్ గా ఎంపిక చేస్తు ఉత్తర్వులు జారీచేశారు, ఈక్రమంలొ మండల కమిటి సంతృప్తివ్యక్తంచేశారు అదేవిధంగా కాటాపురంలొ ఆత్మడైరెక్టర్ మర్రినరేష్ ఎంపికపట్ల నాయకులు మండల యుత్ కాంగ్రెసు మండల అద్యక్షుడు కోడిసతీష్ హర్షంవ్యక్తం చేశారు ముల్లూరిదేవస్తానం డైరెక్టర్ పల్నాటిసత్యం హర్షంవ్యక్తం చేశారు,,సోషల్ మిడియ మండల ఇంచార్జి శనగరపు చిరంజివి అభినందించారు మండల సీనియర్ నాయకుడు పులిరవి అభినందించారు ఈసందర్బంగా కోడిసతీష్ కుమార్ మాట్లాడుతు కాంగ్రేసుపార్టి నాయకులను,,కార్యకర్తల సేవలను గుర్తించి కంటిరెప్పలాగ కాపాడుకుంటారని తెలిపారు ఆత్మడైరెక్టర్ గా మర్రినరేష్ ఎంపిక కావడం మండలంలొ అన్నిగ్రామాల వారిగా సంతోషకరమైన విషయమన్నారు అందరుహర్షించ దగిందన్నారు ఈకార్యక్రమంలొ కాంగ్రేసుసీనియర్ నాయకుడు కోళ్లవెంకన్న,,పాలకుర్తిమధు,,అలెంసాంబయ్య,,సాజిత్ ఖాన్,,బెస్తగుంపు మజ్జు, రహమాన్ ,,తోటసత్యం,,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలి..

**ఫిబ్రవరి 17 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం లోని ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం నుండి అందించే రైతు భరోసా, పీఎం కిసాన్, రైతు బీమా వంటి పథకాలు లబ్ధి చేకూరాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి అని తెలియజేశారు. ఇందుకోసం రేపటినుండి వారం రోజులపాటు వ్యవసాయ విస్తరణ అధికారులు రోజుకు ఒక గ్రామం చొప్పున తిరుగుతూ ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తారని తెలిపారు. ప్రతి రైతుకి ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇచ్చే ఈ ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోకపోతే సంబంధిత పథకాలు రైతులకు అందవని స్పష్టం చేశారు. ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులకు సహకరించి పూర్తి చేసుకోగలరని సూచించారు.



# తొర్రూర్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కోల్పోవడంతో ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు

**పాలకుర్తి ఫిబ్రవరి 17(డిడి 9 వార్త)**

తొర్రూర్ మున్సిపాలిటీని బీఆర్ఎస్ కోల్పోవడంతో ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు 9 మంది కౌన్సిలర్లు ఉన్నప్పటికీ అధికారాన్ని నిలబెట్టుకోలేకపోవడం పార్టీ వర్గాల్లో చర్చకు దారి తీసింది సభలో తుది సమీకరణాలు తమకు అనుకూలంగా లేకపోవడం, ఎక్స్ అఫీషియో సభ్యుల ఓట్ల ప్రభావం వంటి అంశాలు ఫలితాన్ని ప్రభావితం చేశాయని బీఆర్ఎస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు పార్టీ కార్యకర్తలకు ఈ పరిణామం నిరాశ కలిగించిందని వారు మున్సిపల్ ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ఆయనను పోలీసులు నర్సింహుల పోలీస్ స్టేషన్‌కు తరలించారు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడిన ఎర్రబెల్లి దయాకర్‌రావు కన్నీళ్లు పెట్టుకున్నారు. "ఎంతో కష్టపడి పనిచేసిన గులాబీ కార్యకర్తలకు నేను ఏం సమాధానం చెప్పాలి?" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రక్రియలో రాజ్యాంగ విరుద్ధ చర్యలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కారని విమర్శించారు.



ఇక మరోవైపు తొర్రూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టాయి. ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫీషియో సభ్యురాలిగా అనర్హురాలని నినాదాలు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ తమను బెదిరించారని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఆరోపిస్తూ, ఎన్నికల ఫలితాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

తొర్రూర్ రాజకీయాల్లో చోటుచేసుకున్న ఈ తాజా పరిణామాలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు తొర్రూర్ రాజకీయాల్లో చోటుచేసుకున్న ఈ పరిణామాలు స్థానిక స్థాయిలోనే కాకుండా రాష్ట్ర రాజకీయాల్లో కూడా చర్చనీయాంశంగా మారాయి

# ప్రజాభవన్ లో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పాయం..

- **రాబోయే వేసవిలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన..**
- **ఆర్ డబ్ల్యూ ఎస్, మరియు మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష.**



**మణుగూరు. ఫిబ్రవరి 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాబోయే ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పినపాక నియోజకవర్గంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు.మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం "ప్రజాభవన్"లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ (ఆర్ డబ్ల్యూ ఎస్), మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, సంబంధిత మండలాల ఎంపీడీవోలు, ఈఈలు, డీఈలు, ఏఈలు మరియు మున్సిపాలిటీ కమిషనర్ పాల్గొన్నారు. పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, కర్కగూడెం, గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో వేసవికాలంలో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమగ్ర నీటి సరఫరా ప్రణాళిక, పైప్‌లైన్ల ద్వారా సరఫరాతో పాటు అవసరమైతే వాటర్ ట్యాంకర్లు, గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్‌పంపుల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. "ఈ ఎండాకాలంలో ఎటువంటి నీటి ప్రభావం ప్రజలపై పడకూడదు" అని స్పష్టం చేశారు. సాంకేతిక సమస్యల తక్షణ పరిష్కారం, పైప్‌లైన్ లీకేజీలు, మోటార్ల లోపాలు, ఓవర్ హెడ్ ట్యాంకుల మరమ్మతులు, వాల్వుల సమస్యలు, పనిచేయని బోర్ పంపులు, హ్యాండ్‌పంపుల దెబ్బతినడం వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నిధుల భరోసా "మరమ్మత్తులు అవసరమైన ప్రాంతాల వివరాలు ఇవ్వండి. అవసరమైన నిధులు తెప్పించే బాధ్యత నాది. ప్రజలకు మంచి నీరు అందించడం అధికారుల బాధ్యత" అని తెలిపారు. నిధుల కొరత పేరుతో పనులు ఆగిపోకూడదని హెచ్చరించారు. నెలవారీ మెయింటెనెన్స్ పద్ధతి, నీటి ట్యాంకులు, బోర్లు, మినీ వాటర్ సప్లై స్కీమ్స్, మిషన్ భగీరథ పైప్‌లైన్లను ప్రతి నెలా సాంకేతికంగా తనిఖీ చేసి మెయింటెనెన్స్ రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు. క్షేత్రస్థాయి అప్రమత్తత వచ్చే మూడు-నాలుగు నెలలు అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి సమస్యలకు వెంటనే స్పందించాలని ఆదేశించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని సూచించారు. శాఖల సమన్వయం అవసరం ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ మరియు మున్సిపాలిటీ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నిరంతరాయంగా మంచినీటి సరఫరా అందించాలన్నారు. "ప్రజల దాహార్తిని తీర్చడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. వేసవిలో నీటి సమస్య రాకుండా చూడడమే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు. ప్రజాభవన్ క్యాంపు కార్యాలయం నుండి స్పష్టమైన కార్యాచరణతో అధికారులకు బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ

సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ (ఆర్ డబ్ల్యూ ఎస్) అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, నియోజకవర్గ వ్యాప్తంగా ఎంపీడీవోలు & ఎంపిఓలు, మణుగూరు మున్సిపాలిటీ కమిషనర్ మరియు డీఈలు, ఏఈలు & ఇంజినీరింగ్ సిబ్బంది, మండల స్థాయి పరిపాలనా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలను స్మరించిన నాయకులు

**వాజేడు ఫిబ్రవరి 17 (డీడీ9 వార్త):•**

వాజేడు మండలం ధర్మవరం గ్రామ పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రామంలో కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలు ఆనందోత్సాహాలతో సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఆయన నాయకత్వం మళ్లీ రావాలని, మళ్లీ కారు గుర్తు అధికారంలోకి రావాలని యూత్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పెరుమల్లు రామకృష్ణారెడ్డి, సోవిడి నరసింహారావు, చింతూరు మాజీ సర్పంచ్ తెల్లం బల్లేశ్వరరావు, భారత రాష్ట్ర సమితి



యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



# ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్ పోల్ కు మరమ్మత్తులు చేపించిన ఉప సర్పంచ్

**మణుగూరు. ఫిబ్రవరి 17 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా, మణుగూరు. మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై గుర్తు తెలియని భారీ వాహనం ఢీకొని డివైడర్ ధ్వంసం కాగా సెంట్రల్ లైటింగ్ కు సంబంధించిన పోల్ ఒకటి విరిగిపోయింది.దాంతో రాత్రి వేళ లైటింగ్ కు అంతరాయం కలగడంతో.. విషయం తెలుసుకుని వెంటనే సమితి సింగారం గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పంచాయతీ సిబ్బందిని వెంటపెట్టుకుని దగ్గరుండి మరీ మరమ్మత్తులు చేయించారు. సమస్య తెలుసుకున్న వెంటనే పరిష్కరించినందుకు ఉప సర్పంచ్ కు,పంచాయతీ సిబ్బందికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్,మంచన వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డ్ అందుకున్న మణుగూరు భార జల కేంద్రం యూనిట్..

- **37 వ హెవీ వాటర్ డే సందర్భంగా అవార్డు అందుకున్న జి ఎం జి. శ్రీనివాస్.**

**మణుగూరు. ఫిబ్రవరి 17 (డి డి 9వార్త)**

ముంబై లో (డి ఏ ఈ) డిపార్ట్మెంట్ ఆఫ్ ఆటమిక్ ఎనర్జీ కన్వెన్షన్ హాల్లో మంగళవారం... 37 వ హెవీ వాటర్ డే 2026. కార్యక్రమం జరిగింది.. ఈ కార్యక్రమంలో 2026 వ సంవత్సరానికి గాను హెవీవాటర్ ప్లాంట్ మణుగూరు యూనిట్ బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డును అందుకోవటం జరిగింది...ఈ కార్యక్రమంలో డి ఏ ఈ. చైర్మన్. అజిత్ కుమార్ మహంతి, డి ఏ ఈ మాజీ చైర్మన్.ఏ ఎన్. వ్యాస్,ఎమ్.ఎఫ్ డి ఏ ఈ అండ్ స్పేస్ కమీషన్ శ్రీమతి మాజేన్, బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్ (బి ఏ ఆర్ సి) డైరెక్టర్ వివేక్ భాసిన్, హెవీ వాటర్ బోర్డు సీ. ఈ సత్య కుమార్, డైరెక్టర్ వి. వి.ఎస్ ప్రసాద్, కే.వి థాలే, హెవీ వాటర్ ప్లాంట్ మణుగూరు జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు,

ఊకే.వెంకటేశ్వర్లు, డి.వి. చారి, సాసా జీ. ఎస్. విష్ణువర్ధన్ రాజు,ప్రభాస్ కుమార్, పాల్గొని ఈ అవార్డును అందుకోవడం జరిగింది.. ఈ బెస్ట్ అవార్డు వచ్చిన సందర్భంగా కూరపాటి శ్రీనివాసరావు ఎంప్లాయిస్ కి ఆఫీసర్స్, కాంట్రాక్ట్ వర్కర్స్, కాంట్రాక్టర్స్,ఉద్యోగస్తుల కుటుంబ సభ్యులకు, డి ఆర్ సీ సీ, సీ ఐ ఎస్ ఎఫ్ సిబ్బంది కి మరియు ఈ ప్లాంట్ కి ప్రత్యేకంగా పరోక్షంగా పనిచేసిన వారందరికీ అభినందనలు తెలియజేశారు.





## డ్రా ట్విస్ట్‌తో జనగామ మున్సిపల్ చెర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థి విజయం

**జనగామ ఫిబ్రవరి 17 (డిడి 9 వార్త బ్యూరో )**

జనగామ మున్సిపాలిటీలో ఉత్కంఠభరిత పరిణామాల మధ్య చెర్మన్ ఎన్నిక డ్రా (లాటరీ) పద్ధతిలో ముగిసింది. సమాన బలం కారణంగా చివరి వరకు హోరాహోరీగా సాగిన పోటీలో డ్రా నిర్ణాయకంగా మారింది. మున్సిపల్ చెర్మన్ ఎన్నికలో కాంగ్రెస్‌కు 12 మంది, బీఆర్ఎస్‌కు 13 మంది, సీపీఐకి 1 సభ్యుడు, స్వతంత్రులు 4 లో కాంగ్రెస్ కు 2 అభ్యర్థులు BRS 2 సభ్యులు మద్దతు ఇచ్చారు కాంగ్రెస్ ఎక్స్ అఫిషియో సభ్యులు mla పళ్ళ రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ కు మద్దతు గా ఎంపీ చామల కిరణ్ కుమార్ కాంగ్రెస్ కి ఇచ్చారు సంఖ్యా సమీకరణాలు సమంగా మారాయి. దీంతో అధికారులు లాటరీ విధానాన్ని అమలు చేశారు. డ్రా ఫలితంగా కాంగ్రెస్ అభ్యర్థి చెర్మన్ పీఠాన్ని కడకంచి బాలమణి కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ అభ్యర్థి వైస్ చెర్మన్ భూష పర్వతాలు పదవిని దక్కించుకున్నారు. ఫలితాలు వెలువడగానే కాంగ్రెస్ శిబిరంలో సంబరాలు చెలరేగగా, బీఆర్ఎస్ వర్గాల్లో మిశ్రమ స్పందన కనిపించింది. ఈ పరిణామంతో జనగామ పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలు స్పష్టమయ్యాయి. ఇక మున్సిపాలిటీ పాలనలో చెర్మన్-వైస్ చెర్మన్ సమన్వయం ఎలా ఉండబోతుందన్నది పట్టణ ప్రజల్లో చర్చనీయాంశమైంది.



## కాటాపూర్ లో తెలంగాణ జాతిపిత కెసిఆర్ బర్త్డే ను ఘనంగా నిర్వహించిన సర్పంచ్

BRS అధినేత మన ప్రియతమ నాయకులు

తెలంగాణ జాతి పిత ,తెలంగాణ రాష్ట్ర సాధకులు ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం కాటాపూర్ గ్రామంలో కేకు కట్ చేసి టపాకాయలు పేల్చారు .

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ముంద్రాతి రాజమౌళి ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు మాజీ సర్పంచులు పులి నరసయ్య గౌరమ్మ మాజీ ఎంపిటిసి దానకా నర్సింగ రావు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య మాజీ కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ హుస్సేన్ వార్డు మెంబర్లు పల్నాటి రాంబాబు గ్రామ కమిటీ అధ్యక్షులు రంగు సత్య నారాయణ యూత్ నాయకులు దిడ్డి రంజిత్ lp వెంకటేష్ అనిల్ సీనియర్ నాయకులు కంద కట్ల సాంబయ్య మహిపతి లక్ష్మయ్య పులి రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### పసరలో కోతుల బెడదకు చెక్...

## ఎన్నికల హామీ అమలు దిశగా సర్పంచ్, సుమలత చర్యలు

**గోవిందరావుపేట ఫిబ్రవరి 17 (డి డి 9 వార్త)**

పసర గ్రామంలో గత కొన్నేళ్లుగా ప్రజలను ఇబ్బంది పెడుతున్న కోతుల సమస్యకు పరిష్కారం చూపించే దిశగా గ్రామ పంచాయతీ చర్యలు ప్రారంభించింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ భూక్య సుమలత ప్రతి వార్డులో ప్రత్యేక బోనులు ఏర్పాటు చేసి కోతులను పట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో కోతుల సంఖ్య పెరగడంతో ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లడం, చిన్నారులు భయపడే పరిస్థితులు ఏర్పడటం, రైతుల పంటలకు నష్టం కలగడం వంటి సమస్యలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు పలుమార్లు సమస్యను ప్రస్తావించినప్పటికీ సరైన చర్యలు కనిపించలేదని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామంలోని కోతుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి ప్రతి వార్డులో బోనులు ఏర్పాటు చేస్తూ. గ్రామ సిబ్బంది పర్యవేక్షణలో కోతులను పట్టుకుని అటవీ ప్రాంతాలకు తరలించేలా చర్యలు కొనసాగనున్నాయి . కోతుల వల్ల బయటికి రావడం కూడా కష్టంగా ఉండేది సంపెల్లి పవన్ కుమార్, పస్రా గ్రామం "కోతుల వల్ల బయటికి రావడం కూడా కష్టంగా ఉండేది. ఇప్పుడు చర్యలు మొదలవడంతో సమస్య తగ్గుతుందనే ఆశ ఉంది," పస్రా గ్రామస్తుడు పవన్ కుమార్ తెలిపారు. "ఇళ్లలో పెట్టిన వస్తువులు కూడా సురక్షితంగా ఉండేవి కావు. ఇప్పుడైనా పరిష్కారం వస్తే మంచిదే," "పంటల నష్టం తగ్గితే





రైతులకు పెద్ద ఉపశమనం," అని రైతులు అభిప్రాయపడ్డారు. ప్రజల భద్రత దృష్ట్యా కోతుల సమస్యను ప్రాధాన్యతగా

**సర్పంచ్ భూక్య సుమలత**

గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా కోతుల సమస్యను ప్రాధాన్యతగా తీసుకున్నామని, సర్పంచ్ భూక్య సుమలత తెలిపారు. అవసరమైతే సంబంధిత అధికారులతో సమన్వయం పెంచి మరిన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. కోతుల బెడదతో ఇబ్బందులు పడుతున్న పసర గ్రామంలో ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రజల్లో ఆశలు నింపుతోంది. పూర్తి స్థాయి ఫలితం కోసం అధికారులు, గ్రామపంచాయతీ సమన్వయంతో చర్యలు కొనసాగాలని స్థానికులు కోరుతున్నారు.




# పేదప్రజల దేవుడు కేసిఆర్...!!

- **అంబరాన్నంటిన కేసి ఆర్ జన్మదినవేడుకలు,**
- **బాంబులు కాల్చి సంబరాలు చేసిన నాయకులు సర్పంచులు,,**
- **తాడ్వాయి,, కాటాపురం,, మేడారంలో టఫాసులుపేల్చె,,,**
- **అంగరంగ వైభవంగా ఏజెన్సీ లో బి ఆర్ ఎస్ పండుగా,,,**
- **మండల ప్రసిడెంట్ దండు గుల మల్లయ్య,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 17**

పేదప్రజల దేవుడు కేసి ఆర్ అని బి ఆర్ ఎస్ నేతలు కోనియడారు,,కెసి ఆర్ జన్మ దిన వేడుకలను ఓ పండుగ వలెనె గ్రామ గ్రామాన, మండలకేంద్రాల్లొ నాయకులు కార్యకర్తలు విభవంగా నిర్వహించారు తాడ్వాయి మండల కేంద్రంలొ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణిచేశారు ఈసందర్భంగా మల్లయ్య మాట్లాడుతు రాష్ట్రాల ప్రయెజనాల కోసం ఎన్నెన్నో త్యాగాలు చేసి ప్రజల అభివృద్ధికి ఆహర్నిశలు కష్టపడినట్లు తెలిపారు, కె సి ఆర్ ప్రతి ఒకరికి ఫలితం వచ్చెవిధంగా సేవలు అందించారని అన్నారు మంలంలొనె కాకుండా నార్లాపురం,,మేడారం,,కాటాపురం, బీరెల్లి గ్రామాలలో కె సి ఆర్ జన్మదినవేడుకలను ఓ పండువలెనె జరుపుకున్నట్లు తెలిపారు ఈకార్యక్రమంలొ నాయకులు ఇంద్రారెడ్డి తాడ్వాయి సర్పంచు కొట్టెంప్రవలికగున్ను రెడ్డి,,పత్తిగోపాల్ రెడ్డి,,మహిళలు రెడ్డి, నర్సింహులు,,బీరెల్లిసర్పంచు జాజచంద్రం,,రామకృష్ణ,,నాగేష్,,బయక్కపేట సీనియర్ నేతగుర్రపు సమ్మిరెడ్డి,,మేడారం నరేష్ ,,తదితరులు

**కాటాపురంక్రాస్ రోడ్డులో,,,!!**

గ్రామసర్పంచు దిడ్డిమొహన్ రావు ముఖ్య అతిథిగా హజరై కెసి ఆర్ జన్మ దిన వేడుకలను ప్రారంభించారు, నాయకులు, కార్యకర్తలు టఫాసులు పేల్చారు సంబరాలు చేశారు,,ఈకార్యక్రమంలొ సయ్యద్ హుస్సేన్, గండుబిక్షపతి బందెలతిరుపతి, రంగుసత్యం,,ఉపప్రపం చమార్గం పాలకుర్తిబాబు, ఇందారాపులాలయ్య,సాయిరిలక్షినర్సు,,దానుకనర్సింగరావు, మహిపతిలక్షం ,,తడకహరీష్, గంగేల్లివిజయ్,,ముంద్రాతిరాజమౌళి, పెద్దపులినర్సయ్య,,దిడ్డినర్సయ్య,,దిలావర్ ఖాన్,,ఆసీఫ్,,,ఎం డి యాఖూబ్,,ఎం డి రజాక్,,రహమాన్,,దిడ్డిసూర్య,,అల్లెవెంకటేశ్వర్లు,,లంజపెల్లి అనీల్,,

# ఇన్సూరెన్స్ ‘డబ్బు’ కోసం హత్యకు స్కెచ్

- **బ్యాంక్ ఉద్యోగి తో కలిసి స్కెచ్**
- **రూ. 2 కోట్ల బీమా సొమ్ము కోసం హత్యకు కుట్ర**
- **రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం.. విఫలం**
- **ఇద్దరు నిందితుల అరెస్ట్: బూర్గంపాడు ఎస్సై మేడ ప్రసాద్ వెల్లడి**

బూర్గంపాడు, ఫిబ్రవరి 17 (డిడి9 వార్త)డబ్బు మీద ఆశ మనుషుల్లోని మానవత్వాన్ని చంపేస్తోంది. కన్నవారి కంటే మిన్నగా ఉండాల్సిన బంధువే కాలయముడయ్యాడు. కోట్లాది రూపాయల ఇన్సూరెన్స్ సొమ్ము కోసం ఓ యువకుడిని అంతమొందించాలని చూసిన ఉదంతం బూర్గంపాడు మండలంలో కలకలం రేపింది. ప్రమాదవశాత్తు జరిగిన యాక్సిడెంట్‌గా నమ్మించి, రూ. 2 కోట్ల క్లెయిమ్ పొందేందుకు స్నేహితుడితో కలిసి వేసిన ప్లాన్ అడ్డం తిరగడంతో నిందితులు కటకటాల పాలయ్యారు. మంగళవారం బూర్గంపాడు ఎస్సై మేడ ప్రసాద్ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు.

**అసలేం జరిగిందంటే?.... వివరాల్లోకి వెళ్తే**

ఎటపాక మండలం గన్నవరం గ్రామానికి చెందిన కట్టా యశ్వంత్ (23) ఈనెల 14న రాత్రి బూర్గంపాడు మండలం మోతే వద్ద తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. స్కూటర్ పై వెళ్తుండగా ప్రమాదం జరిగిందని భావించిన స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. అయితే, యశ్వంత్ తలకు తగిలిన గాయాలు రోడ్డు ప్రమాదంలో జరిగినవి కావని, ఎవరో కావాలని కొట్టినట్లు ఉన్నాయని అనుమానించిన అతడి అత్త ములిశెట్టు రమా పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన బంధువైన కట్టా సాయి దీపక్, భద్రాచలానికి చెందిన భాను ప్రకాష్‌లపై ఆమె అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు రంగంలోకి దిగారు.

**రూ. 2 కోట్ల కోసం స్కెచ్:**

పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితుల్లో ఒకరైన భాను ప్రకాష్ యాక్సిస్



బ్యాంక్‌లో సేల్స్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నాడు. వీరిద్దరూ కలిసి గత నవంబర్‌లో యశ్వంత్ పేరు మీద భారీ మొత్తంలో ఇన్సూరెన్స్ పాలసీ తీయించారు. దీనికి సాయి దీపక్ నామినీగా ఉన్నాడు. యశ్వంత్‌ను అడ్డు తొలగించుకుంటే రూ. 2 కోట్లకు పైగా బీమా డబ్బు వస్తుందన్న దురాశతో నిందితులు కిరాతక పథకం వేశారు.

**మద్యం తాగించి.. రాడ్డుతో కొట్టి..**

పథకం ప్రకారం 14వ తేదీ రాత్రి యశ్వంత్‌ను మోతే ప్రాంతానికి తీసుకెళ్లి మద్యం తాగించారు. అనంతరం అతను స్కూటీ ఎక్కుతుండగా వెనుక నుంచి రాడ్డుతో తలపై బలంగా కొట్టి హత్య చేసేందుకు ప్రయత్నించారు. అనంతరం పడిపోయిన యశ్వంత్ పక్కనే స్కూటీని పడేసి, అది రోడ్డు ప్రమాదంగా నమ్మించే ప్రయత్నం చేసి అక్కడి నుంచి పరారయ్యారు.

మంగళవారం సాయంత్రం నిందితులు కారులో వెళ్తుండగా సారపాక వద్ద బూర్గంపాడు పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. పోలీసుల విచారణలో తాము చేసిన నేరాన్ని నిందితులు అంగీకరించారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మేడ ప్రసాద్ తెలిపారు.

# నేటి యువతకు స్ఫూర్తి త్రయం

- **శంకరరావు – మామిడి భూమిక – మొడెం వంశీ విజయగాథ**
- **కోచ్ జి.వి. రామిరెడ్డి మార్గదర్శకత్వంలో జాతీయ, అంతర్జాతీయ ప్రతిభ**

**భద్రాచలం, ఫిబ్రవరి 17 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పవర్ లిఫ్టింగ్ రంగంలో ముగ్గురు క్రీడాకారులు విశేష విజయాలతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. 73 ఏళ్ల వయస్సులోనూ జాతీయ స్థాయిలో నాలుగు స్వర్ణ పతకాలు సాధించిన డి.వి. శంకరరావు, రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ కనబరుస్తున్న మామిడి భూమిక, ప్రజల సహకారంతో ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన మొడెం వంశీ —— ఈ ముగ్గురు క్రీడాకారుల విజయాల వెనుక కోచ్ జి.వి. రామిరెడ్డి కృషి ప్రధాన పాత్ర పోషించింది.

భద్రాచలం పట్టణానికి చెందిన భారతీయ స్టేట్ బ్యాంక్ విశ్రాంత ఉద్యోగి డి.వి. శంకరరావు 2012లో గుండె బైపాస్ శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్య పరిరక్షణ కోసం వ్యాయామం ప్రారంభించిన ఆయన, కోచ్ జి.వి. రామిరెడ్డి మార్గదర్శకత్వంలో పవర్ లిఫ్టింగ్‌లో ప్రవేశించారు. వైద్యుల సూచనలతో ప్రత్యేక శిక్షణ పొందుతూ కేవలం ఆరు నెలల్లోనే జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించారు. 2025లో కోజికోడ్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఇండియా క్లాసిక్ ఛాంపియన్‌షిప్ (మాస్టర్స్4, 83 కిలోల విభాగం)లో స్వర్ణ పతకం సాధించి జాతీయ రికార్డు నెలకొల్పారు. పలు రికార్డు సంస్థల గుర్తింపులు కూడా అందుకున్నారు. ఇదే తరహాలో భద్రాచలం రాజుపేట కాలనీకి చెందిన డిగ్రీ విద్యార్థిని మామిడి భూమిక రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచింది. తక్కువ కాలంలోనే కఠిన సాధనతో ప్రతిభ కనబరుస్తున్న ఆమెకు కోచ్ రామిరెడ్డి ప్రోత్సాహం దోహదపడింది. భవిష్యత్తులో క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరాలనే లక్ష్యంతో సాధన కొనసాగిస్తోంది. మరోవైపు ములుగు జిల్లా వాజేడు మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ యువకుడు మొడెం వంశీ ప్రజల చందాలతో కోస్టారికా వెళ్లి ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచాడు. 66 కిలోల విభాగంలో మొత్తం 680 కిలోలు ఎత్తి ప్రథమ స్థానం సాధించాడు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధిస్తూ జిల్లా గర్వకారణంగా నిలిచాడు. ఈ ముగ్గురు క్రీడాకారుల విజయాలు భద్రాద్రి జిల్లాలో క్రీడా రంగానికి కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. వయస్సు, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అడ్డంకులను అధిగమించి క్రీడాకారులను తీర్చిదిద్దుతున్న కోచ్ జి.వి. రామిరెడ్డి సేవలు ప్రశంసనీయమని క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రభుత్వం, సమాజం నుంచి మరింత ప్రోత్సాహం లభిస్తే ఈ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికలపై దేశ ఖ్యాతిని మరింతగా పెంచగలరని అభిప్రాయపడుతున్నారు





# తెలంగాణ జాతిపిత కెసిఆర్ జన్మదిన వేడుకలు

- **BRS పార్టీ కార్యకర్తలు నాయకుల తో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిన సర్పంచ్ పాయం కృష్ణవేణి**

**కరకగూడెం ఫిబ్రవరి 18 డిడి 9 వార్త:**

భద్రాద్రి జిల్లా కరకగూడెం మండలం అనంతారం గ్రామం పంచాయతీ లో మంగళవారం తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి BRS పార్టీ అధినేత కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాయం కృష్ణవేణి మాట్లాడుతూ తెలంగాణ సాధకుడు కెసిఆర్ జన్మదిన వేడుకలు జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఆయన సేవలు మరువలేనివి అన్నారు. సాగునీరు, తాగునీరే కాకుండా ఎన్నో ప్రజాకర్షక పథకాలతో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కెసిఆర్ ది అన్నారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో కెసిఆర్ జన్మదిన వేడుకలు పండుగలా జరుపుకున్నామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ అత్తే సత్యనారాయణ, అత్తే నాగేశ్వరరావు, సలుగు బిక్షపతి, కొమ్మ వెంకటేశ్వర్లు (బాబు) పసునూరి అంజయ్య, బత్తిని సీతయ్య, అత్తే ముకుందరావు, మొగిలి పువ్వు సురేష్, బోండ్ల ప్రభాకర్, పాయం కృష్ణ, అత్తే సుధాకర్, చెన్నోజు రాజేశ్వరరావు, యంగలి గోపి, మొగిలి పువ్వు వెంకన్న మరియు గ్రామస్తులు పాల్గొన్నారు




# భూపాలపల్లి గడ్డపై రెడ్డి బ్రదర్స్ రౌడీయిజం

**సింగరేణి భూపాలపల్లి ఏరియాలో రెడ్డి బ్రదర్స్ సెక్యూరిటీస్ సంస్థ ఆగడాలు మిన్నంటుతున్నాయి. అక్కడ చట్టం కంటే వారి హవానే ఎక్కువగా నడుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇతర సెక్యూరిటీ కంపెనీలను కుట్రపూరిత చర్యలతో అణగదొక్కుతూ, మార్కెట్లో తమకు ఎదురులేకుండా చేసుకునేందుకు వీరు సాగిస్తున్న దందా బట్టబయలవుతోంది.**

## సెక్యూరిటీ మాఫియా గుప్పిట్లో సింగరేణి

- శ్రీజ కంపెనీకి నిలువునా ముంచిన వైనం
- అరాచకాలకు కేరాఫ్ అడ్రస్
- కుట్రల వేట.. కూలదోసే కుతంత్రం
- ఆధిపత్య అహంకారం.. కుల పోకడల దౌర్జన్యం
- చిన్నారుల వార్డులో రోగులతో ముఖాముఖి.. సూపర్డెంట్ , సిబ్బందిపై ప్రశంసలు

## జీఎం అండదండలు!!?




**పెద్దపల్లి బ్యూరో, ఫిబ్రవరి 17 (డిడి9 వార్త):** అధికారులకు విలాసవంతమైన దావతులు ఇస్తూ వారిని ప్రసన్నం చేసుకోవడం, ప్రత్యర్థి సంస్థలపై దొంగ సర్టిఫికెట్లతో తప్పుడు ఫిర్యాదులు చేసి బెదిరింపులకు పాల్పడటం వీరికి వెన్నతో పెట్టిన విద్యగా మారింది. ఒక నిర్దిష్ట కులం ముసుగులో ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తూ, ఇతర చిన్న సంస్థలను ఎదగనివ్వకుండా తొక్కివేస్తున్న వీరి తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా శ్రీజ వంటి కంపెనీలను నమ్మించి, వంచించి, నిలువునా ముంచేసిన వీరి మోసపూరిత చర్యలు ఆ సంస్థల యజమానులను వీధిన పడేశాయి. నిబంధనలను తుంగలో తొక్కి, అడ్డదారుల్లో కాంట్రాక్టులు దక్కించుకుంటూ సామాన్య కార్మికుల శ్రమను దోచుకుంటున్న ఈ రెడ్డి బ్రదర్స్ సెక్యూరిటీస్ ఇప్పుడు అక్రమాలకు, దోపిడీ రాజ్యానికి అసలు సిసలు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. దొంగల రాజ్యం నడుపుతున్న వీరి అరాచకాలపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపకపోతే, భూపాలపల్లి ఏరియాలో సెక్యూరిటీ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలే ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా వీరి దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసి బాధితులకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.